# ఎకానమీ

## భారత ఆర్థిక వ్యవస్థ

**1.** నూతన పారిశ్రామిక విధాన తీర్మానం - 1991లో ప్రతిపాదించిన ప్రధానమైన మార్పు ఏది?

1) ప్రవాస భారతీయులకు మూలధన పెట్టుబడులకు భారత్‌లో అవకాశాలు కల్పించకపోవడం.

2) అన్ని పరిశ్రమలకు లైసెన్స్‌లు లేకుండా చేయడం.

3) ఒక సంవత్సరం వరకూ సాంకేతిక పరిజ్ఞానం దిగుమతులపై తగిన ఆంక్షలు విధించడం.

4) అధిక ప్రాధాన్య పరిశ్రమల్లో 51% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం.

**2.** 19వ పశువుల గణన - 2012 ప్రకారం వ్యవసాయ రంగం ఆదాయంలో దాని అనుబంధ రంగమైన పశుగణాభివృద్ధి వాటా ఎంత శాతం?

1) 25.6% 2) 24.5% 3) 23.4% 4) 21.3%

**3.** జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్ కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) శ్యామ్‌ప్రసాద్ కమిటీ 2) శారదా ప్రసాద్ కమిటీ

3) శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ కమిటీ 4) రామ్‌ప్రసాద్ కమిటీ

**4.** భారత నైపుణ్యాభివృద్ధి నివేదిక - 2016 ప్రకారం ఉద్యోగం చేసే మహిళల సంఖ్యలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) తమిళనాడు 4) కేరళ

**5.** కిందివాటిలో సరికాని జత ఏది?

1) ఎగ్జిమ్ బ్యాంక్ - ఎగుమతి, దిగుమతులకు ద్రవ్య పరపతి

2) ఆర్‌బీఐ - బ్యాంకర్లకు బ్యాంకు

3) నాబార్డ్ - వ్యవసాయాభివృద్ధి పరోక్ష అగ్రబ్యాంకు

4) ఐఎఫ్‌సీఐ - విదేశీ మారక నిధుల నిర్వహణ

**6.** ఆంధ్రప్రదేశ్ నుంచి ఆకర్షణీయ (Smart) నగరాల జాబితాకు ఎంపికైన నగరాలు ఏవి?

1) విశాఖపట్నం 2) తిరుపతి 3) కాకినాడ 4) అన్నీ

**7.** కిందివాటిలో తెలంగాణ నుంచి ఆకర్షణీయ నగరాల జాబితాకు ఎంపికైన నగరం ఏది?

1) వరంగల్ 2) నిజామాబాద్ 3) కరీంనగర్ 4) వరంగల్, కరీంనగర్

**8.** 2013 - 14లో 9.7% వృద్ధిరేటుతో అత్యంత వేగంగా వృద్ధి చెందిన రాష్ట్రం ఏది?

1) మిజోరాం 2) నాగాలాండ్

3) మేఘాలయ 4) మధ్యప్రదేశ్

**9.** వ్యవసాయోత్పత్తుల 'ఫ్యూచర్ ట్రేడింగ్' పనితీరుపై నియమించిన కమిటీ ఏది?

1) రాధామోహన్‌సింగ్ కమిటీ 2) రాకేష్ మోహన్ కమిటీ

3) ఎం.ఎస్. స్వామినాథన్ కమిటీ 4) అభిజిత్‌సేన్ కమిటీ

**10.** 2014 - 15లో 17.06% GSDP వృద్ధిరేటుతో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) ఒడిశా 2) బిహార్ 3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్



www.eenadupratibha.net

**11.** 2015 – 16లో 10.99% GSDP వృద్ధిరేటుతో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) కర్ణాటక 2) పంజాబ్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

**12.** 2011 జనాభా గణన ప్రకారం ఎలాంటి ఆర్థిక కార్యకలాపంలోనూ పాలుపంచుకోని బాలికల శాతం ఎంత?

1) 25% 2) 75% 3) 35% 4) 45%

**13.** పన్ను తప్పించుకునే విధానాన్ని నిరోధించే జనరల్ యాంటీ అవాయిడెన్స్ రూల్ (General Anti – Avoidance Rule – GAAR) పై నియమించిన కమిటీ ఏది?

1) ఉర్జిత్ పటేల్ కమిటీ 2) దువ్వూరి సుబ్బారావు కమిటీ
3) రఘురామ్ రాజన్ కమిటీ 4) పార్థసారథి షోమ్ కమిటీ

**14.** 2017 – 18 ఖరీఫ్ సీజన్‌లో గ్రేడ్ A రకం వరికి ప్రకటించిన మద్దతు ధర (MSP) ఎంత?

1) రూ. 1590 2) రూ. 1550 3) రూ. 1500 4) రూ. 1575

**15.** రూ. 5250 మద్దతు ధరతో పాటు కందికి ప్రకటించిన అదనపు బోనస్?

1) రూ. 100 2) రూ. 150 3) రూ. 200 4) రూ. 250

**16.** కిందివారిలో ప్రస్తుతం ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ కానివారు ఎవరు?

1) బి.పి. కనుంగో 2) డా. విరాల్ వి.ఆచార్య
3) ఎన్.ఎస్. విశ్వనాథన్ 4) ఆర్. గాంధీ

**17.** ఎస్.ఎస్. ముంద్రా ప్రస్తుతం కింది ఏ హోదాలో విధులు నిర్వహిస్తున్నారు?

1) ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ 2) నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్
3) ఎస్‌బీఐ ఛైర్మన్ 4) ఆర్థిక సంఘం వైస్ ఛైర్మన్

**18.** ఏడో వేతన సంఘం ఛైర్మన్ ఎవరు?

1) అజయ్ త్యాగి 2) టి.ఎస్. విజయన్
3) అశోక్‌కుమార్ మాథుర్ 4) జస్టిస్ మహేష్ మిట్టల్ కుమార్

**19.** సీఐఐ ప్రెసిడెంట్ ఎవరు?

1) సందీప్ జజోడియా 2) శోభనా కామినేని
3) పంకజ్ పటేల్ 4) మహేష్ కుమార్ జైన్

**20.** 'జాతీయాదాయం' అంచనాలు వేసేది ఎవరు?

1) ప్రణాళికా సంఘం 2) ఆర్థిక సంఘం
3) కేంద్ర గణాంక సంస్థ (CSO) 4) ఆర్థిక శాఖ

**21.** రైల్వేల ఆధునికీకరణపై నివేదిక సమర్పించిన కమిటీ ఏది?

1) శ్రీధరన్ కమిటీ 2) దినేష్ త్రివేది కమిటీ
3) సురేష్ ప్రభు కమిటీ 4) శామ్ పిట్రోడా కమిటీ

**22.** స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (SDR) ను ఐఎంఎఫ్ ఎప్పుడు ప్రారంభించింది?

1) 1969 2) 1970 3) 1971 4) 1945

**23.** SDR అనేది ఏ రూపంలో ఉంటుంది?

1) పేపర్ కరెన్సీ
2) బంగారం
3) వెండి
4) బుక్‌కీపింగ్ ఎంట్రీ మాత్రమే

**24.** 'ఇంద్రావతి' హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ఎక్కడ ఉంది?

1) ఒడిశా
2) ఛత్తీస్‌గఢ్
3) మధ్యప్రదేశ్
4) ఆంధ్రప్రదేశ్

**25.** లిమిటెడ్ కంపెనీ అంటే ...

1) నమోదైన (రిజిస్టర్) కంపెనీ
2) ప్రభుత్వ అజమాయిషీలో ఉన్నది
3) వాటాదార్ల పరిమిత యాజమాన్యం
4) ఏదీకాదు

**26.** మొదటి 'పేమెంట్స్ బ్యాంకు'ను ప్రారంభించిన సంస్థ ఏది?

1) పేటీఎం
2) ఇండియా పోస్ట్
3) ఎయిర్‌టెల్
4) ఫినోపేటెక్

**27.** 2015 లో వరల్డ్ మర్చండైజ్ ఎక్స్‌పోర్ట్స్‌లో (World Merchandise Exports - MEIS) భారత్ వాటా?

1) 1.7%
2) 1.8%
3) 1.5%
4) 1.6%

**28.** ఉపాంత (Marginal) కమతాల పరిమాణం?

1) ఒక హెక్టారులోపు
2) 2 హెక్టార్లలోపు
3) 2.5 హెక్టార్లలోపు
4) ఏదీకాదు

**29.** 2015లో వరల్డ్ కమర్షియల్ సర్వీసెస్ ఎగుమతుల్లో భారతదేశ వాటా ఎంత?

1) 3.1%
2) 3.2%
3) 3.3%
4) 3.4%

**30.** భారతదేశ పన్నుల సంస్కరణల పితామహుడు (Father) అని ఎవరిని అంటారు?

1) అభిజిత్ సేన్
2) రాజా చెల్లయ్య
3) వాంఛూ
4) చక్రవర్తి

**31.** భారతదేశ మూడో జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏది?

1) బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (BSE)
2) జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE)
3) MCX – SX
4) హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజ్

**32.** MCX – SX షేర్ మార్కెట్‌లో కింది వేటిలో ఆన్‌లైన్ ట్రేడింగ్ నిర్వహిస్తోంది?

1) క్యాపిటల్ మార్కెట్
2) కరెన్సీ డెరివేటివ్స్
3) ఫ్యూచర్స్, ఆప్షన్స్
4) అన్నీ

**33.** ప్రభుత్వం ఏ సంవత్సరాన్ని 'నీటి వనరుల సంరక్షణ సంవత్సరం'గా ప్రకటించింది?

1) 2013
2) 2014
3) 2015
4) 2016

**34.** 1998లో కిసాన్ క్రెడిట్‌కార్డు స్కీమ్‌ను నాబార్డ్ ద్వారా ఎవరి సూచనల మేరకు ప్రారంభించారు?

1) డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్
2) ఆర్.వి. గుప్తా
3) అమోల్ పాలేకర్
4) ఎస్. మహేంద్రదేవ్

**35.** కిసాన్ కాల్ సెంటర్ (KCC) ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2002, జనవరి 26
2) 2003, ఆగస్టు 15
3) 2004, జనవరి 21
4) 2005, అక్టోబరు 2

**36.** నిఫ్టీ 50 ఇండెక్స్ అనేది దేనికి సంబంధించింది?

1) NSE 2) BSE 3) MCX – SX 4) ఏదీకాదు

**37.** ఎంత శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వివిధ విభాగాల్లో ఆటోమెటిక్ రూట్ ద్వారా భారత్‌లో ప్రవేశిస్తున్నాయి?

1) 96% 2) 97% 3) 98% 4) 100%

**38.** ఎన్ని రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు వెసులుబాటు కల్పించారు?

1) 14 2) 15 3) 16 4) 17

**39.** కిందివాటిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు వెసులుబాటు కల్పిస్తున్న రంగం ఏది?

1) పౌర విమానయాన రంగం
2) బ్యాంకింగ్
3) రక్షణ (Defence)
4) అన్నీ

**40.** 2015 – 16లో ఆకర్షించిన నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు...

1) $ 36 billions
2) $ 26 billions
3) $ 34 billions
4) $ 25 billions

**41.** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (NCAER) నివేదిక ప్రకారం పెట్టుబడులకు అత్యంత అనుకూల రాష్ట్రాల్లో ప్రథమస్థానం పొందిన రాష్ట్రం ఏది?

1) ఢిల్లీ 2) గుజరాత్ 3) ఆంధ్రప్రదేశ్ 4) హరియాణా

**42.** NCAER ప్రకారం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్థానాలు వరుసగా...

1) 2, 4 2) 6, 7 3) 3, 5 4) 8, 9

**43.** NCAER పెట్టుబడుల అనుకూలతకు పరిగణనలోకి తీసుకున్న అంశాలు ఏవి?

1) మౌలిక సదుపాయాలు
2) ఆర్థిక వాతావరణం
3) పరిపాలన, రాజకీయ స్థిరత్వం
4) అన్నీ

**44.** NCAER డైరక్టర్ జనరల్ ఎవరు?

1) శేఖర్ షా 2) అమిత్ షా 3) శేఖర్ సూరి 4) ఆర్.ఎస్. శర్మ

**45.** ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా పండే ఆహార పంట ఏది?

1) వరి 2) గోధుమ 3) జొన్న 4) మొక్కజొన్న

**46.** 'మొక్కజొన్న'ను అధికంగా పండించే దేశాల్లో ప్రథమ స్థానంలో ఉన్నది ఏది?

1) అమెరికా 2) చైనా 3) ఇండియా 4) మెక్సికో

**47.** ఎన్ఎస్ఎస్ఓ నివేదిక – 2013 ప్రకారం అప్పుల భారాన్ని మోస్తున్న రైతుల శాతమెంత?

1) 47.5% 2) 48.6% 3) 49.4% 4) 50.5%

**48.** ఎన్ఎస్ఎస్ఓ నివేదిక ప్రకారం సగటున ఒక్కో రైతుపై రుణభారం ఎంత?

1) రూ. 44,000 2) రూ. 45,000 3) రూ. 46,000 4) రూ. 47,000

**49.** కిందివాటిలో క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఏది?

1) CRISIL 2) CARE 3) ICRA 4) అన్నీ

**50.** కిందివాటిలో వ్యవసాయ రుణాలు అందజేసే బ్యాంకులు ఏవి?

1) వాణిజ్య బ్యాంకులు 2) సహకార బ్యాంకులు

3) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 4) అన్నీ

**51.** 2016, సెప్టెంబరు 30 నాటికి వివిధ బ్యాంకులిచ్చిన మొత్తం రుణాల్లో పంట రుణాలు ఎంత?

1) రూ. 7.75 లక్షల కోట్లు 2) రూ. 6.50 లక్షల కోట్లు

3) రూ. 6.75 లక్షల కోట్లు 4) రూ. 9.57 లక్షల కోట్లు

**52.** 2013 గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న సాగుభూమి ఎంత?

1) 13.10 లక్షల హెక్టార్లు 2) 14.20 లక్షల హెక్టార్లు

3) 12.11 లక్షల హెక్టార్లు 4) 15.30 లక్షల హెక్టార్లు

**53.** వ్యవసాయ సెన్సస్ ప్రకారం సగటు వ్యవసాయ కమత పరిమాణం ఎంత?

1) 1.13 హెక్టార్లు 2) 1.14 హెక్టార్లు 3) 1.15 హెక్టార్లు 4) 2.1 హెక్టార్లు

**జవాబులు**

1-4; 2-1; 3-2; 4-3; 5-4; 6-4; 7-4; 8-3; 9-4; 10-2; 11-3; 12-2; 13-4; 14-1; 15-3; 16-4; 17-1; 18-3; 19-2; 20-3; 21-4; 22-1; 23-4; 24-1; 25-3; 26-3; 27-4; 28-1; 29-3; 30-2; 31-3; 32-4; 33-1; 34-2; 35-3; 36-1; 37-3; 38-2; 39-4; 40-1; 41-2; 42-3; 43-4; 44-1; 45-4; 46-1; 47-2; 48-4; 49-4; 50-4; 51-1; 52-2; 53-3.

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net